మంచిని చూడండి.. ఆదరించండి


గాండ్లపెంట: పెన్షన్లు పంపిణీ చేస్తున్న నాయకులు


దివ్యాంగుడికి పింఛన్ అందజేస్తున్న వైస్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి


తాడిమర్రి: పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

• ప్రజలకు ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి పిలుపు

కదిరి అర్బన్: ప్రజలకు మంచి జరిగి ఉంటేనే తమ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి సచివాలయంలో నూతన పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నానని చెప్పారు. స్థానిక నాయకులు, అధికారులను సమన్వయ పరచి వెంటనే పరిష్కరించామన్నారు. గతంలో రూ.1,000 ఉండే పెన్షన్‌ను, తమ ప్రభుత్వం వచ్చాక రూ.2,000 నుంచి ప్రారంభించి ప్రస్తుతం రూ. 2,750 ఇస్తున్నామన్నారు. మరి కొన్ని నెలల్లో రూ. 3,000 ఇస్తామని పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేశాం కాబట్టే ధైర్యంగా మరోసారి మమ్మల్ని ఆశీర్వదించమని కోరుతున్నామని పేర్కొన్నారు. పంచాయతీలో మొత్తం 91 నూతన పెన్షన్లను మంజూరు చేశారు. సమావేశంలో ఎంపీపీ అమరనాథ్ రెడ్డి, వైఎస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, మండల కన్వీనర్ ప్రకాష్, నాయకులు మధుసూధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆదినారాయణ, ఎంపీటీసీ పుల్లయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నల్లచెరువు: రాష్ట్రంలోని అవ్వాతాతలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మండల వ్యాప్తంగా నూతనంగా 238 మందికి మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో కదిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 45 వేల మందికి పైగా అవ్వా తాతలకు ప్రతినెలా 1వ తేదీన వేకువ జామునే వలంటీర్ల ద్వారా పెన్షన్లను అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి, మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచ రత్నమ్మ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ భాగ్యమ్మ, పట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ధనుంజయ, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో దివ్యాంగుడికి..

ప్రశాంతి నిలయం: వికలత్వంతో బాధపడుతున్న తమ కుమారుడికి పింఛన్ కోసం ఆ తల్లిదండ్రులు మూడేళ్లు ఎదురు చూశారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చొరవతో ఎట్టకేలకు ఆ కల నెరవేరింది. 20 ఏళ్ల క్రితం హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన డీజే గిరి, కృష్ణ గిరిలు సత్యసాయి దర్శనార్థం పుట్టపర్తికి వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. పుట్టపర్తిలో చిన్నాచితకా పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పదేళ్ల క్రితం ఓంగిరి జన్మించాడు. పుట్టుకతోనే ఓంగిరి కాళ్లు,చేతులు పనిచేయకపోవడంతో పాటు స్పర్శ లేదు. చాలీచాలని ఆదాయంతో జీవనం వెళ్లదీస్తున్న డిజె.గిరి దంపతులకు పలువురు పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయితే, రేషన్ కార్డు లేకపోవడంతో సాధ్యం కాలేదు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన సమయంలో స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ మరుట్ల శ్రీలక్ష్మి ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వికలాంగుల ధ్రువీకరణ పత్రంతోపాటు, రేషన్ కార్డు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.తక్షణమే అధికారులు రేషన్ కార్డుతో పాటు పదేళ్ల ఓంగిరికి వికలాంగుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో పింఛన్‌కు దరఖాస్తు చేయడంతో తాజాగా ఓంగిరికి రూ. 3 వేల పింఛన్ మంజూరు చేశారు. దీంతో దంపతులు హర్షం వ్యక్తం చేశారు.

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని 36వ వార్డులో 489 పెన్షన్లను లబ్ధిదారులకు వార్డు కౌన్సిలర్లు బుధవారం పంపిణీ చేశారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు అందజేయాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. అర్హత ఉండీ పెన్షన్ అందనివారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలా పంపిణీ..

పుట్టపర్తి అర్బన్: సెప్టెంబర్‌లో రెండవ విడతలో మంజూరైన నూతన పింఛన్ల పంపిణీని పండుగలా నిర్వహించారు. పుట్టపర్తి మండలంలో మొదటి విడతలో 115, రెండవ విడత 118 పింఛన్లు మంజూరు కాగా పెడపల్లి సచివాలయంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుల మతాలను, పార్టీలను చూడకుండా పింఛన్లు మంజూరు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ మోహన్‌రెడ్డి అని పలువురు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, సర్పంచ్ మంగ్లీబాయి, సచివాలయ కన్వీనర్ మల్లిఖార్జున, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపాల్‌నాయక్, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: నియోజకవర్గ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తచెరువు మండలంలో మంజూరైన 315 పింఛన్లను ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పంపిణీ చేశారు. కొత్తచెరువు మేజర్ గ్రామ పంచాయతీలో 105 పింఛన్లు మంజూరుకాగా, సర్పంచ్ రాధ, సింగిల్ విండో అధ్యక్షులు నాగభూషణ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రఫి, నాయకులు వాల్మీకి శంకర, డీలర్ శీన, అశోక్, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: నూతన పింఛన్లను బుధవారం మండల వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 14 పంచాయతీలకు గాను 121 పింఛన్లు నూతనంగా మంజూరైనట్లు అధికారులు తెలిపారు. నల్లమాడ-2, వంకరకుంట గ్రామ సచివాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. సర్పంచ్‌లు ఆనంద్‌నాయక్, కుళ్లాయప్ప, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, సచివాలయ కన్వీనర్లు ఓబిరెడ్డి, షంషీర్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు చిన్న నాగప్ప, పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, నాయకులు అంజి నాయక్, శంకర్‌నాయక్, సల్లప్పనాయక్ తదితరులు పాల్గొన్నారు. తక్కిన 12 పంచాయితీల్లో సైతం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది నూతన పింఛన్లు పంపిణీ చేశారు.

వచ్చే నెలలో మిగిలిన పింఛన్లు..

అమడగూరు: మండల వ్యాప్తంగా కొత్తగా 262 పింఛన్లు మంజూరు అయినట్లు ఎంపీడీఓ మునెప్ప పేర్కొన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లను సంబంధిత గ్రామ పంచాయతీల వారీగా గ్రామ వలంటీర్లు, ప్రజాప్రతినిధులు బుధవారం పంపిణీ చేశారు. 433 మంది పింఛన్ కొరకు దరఖాస్తులు చేసుకోగా ఇప్పటివరకూ 262 మంజూరు అయ్యాయని, వచ్చే నెలలో మిగిలిన అన్ని పింఛన్లు మంజూరు కానున్నట్లు ఆయన తెలిపారు.

గాండ్లపెంట: మండల వ్యాప్తంగా 7 గ్రామ సచివాలయాల పరిధిలో 242 నూతన వైఎస్సార్ పింఛన్లు మంజూరు కాగా, ఈ నెల 5న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు అందించారు. మిగిలిన 42 మందికి సంబంధించిన పింఛన్లను బుధవారం స్థానిక గ్రామ సచివాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, జేసీఎస్ మండల కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, గ్రామ కార్యదర్శి మహమ్మద్‌రఫీ చేతుల మీదుగా లబ్ధిదారులకు నగదుతో పాటు పింఛన్ పుస్తకాన్ని అందజేశారు.

అర్హతే ప్రామాణికం

బత్తలపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా నూతన పింఛన్లు మంజూరు చేశారని ఎంపీపీ బగ్గిరి త్రివేణి అన్నారు. బుధవారం మండలంలోని అప్పరాచెరువు గ్రామ సచివాలయం పరిధిలో నూతనంగా మంజూరైన 24 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచు మొద్రెడ్డిగారి శారదమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, నాయకులు వెంకటరంగారెడ్డి, లింగమయ్య, రాజవీరారెడ్డి, కార్యదర్శి అలవేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తాడిమర్రి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ బండారు బాలమ్మ పేర్కొన్నారు. స్థానిక సచివాలయం-1లో గ్రామ కార్యదర్శి రిజ్వానా బేగం అధ్యక్షతన బుధవారం జరిగిన నూతన వైఎస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన పింఛన్‌దారులకు ఆమె పింఛన్ మొత్తాన్ని అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో ఇదివరకే 5,900 పింఛన్లు ఉండగా కొత్తగా 302 పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. ప్రతినెలా రూ.1.73 కోట్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కరోనా వైరస్, తుఫాన్ తదితర ఎన్ని అవాంతరాలు ఎదురైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు పింఛన్లు అందిస్తున్నారన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన సెలవు రోజైనా తెల్లవారుజామున 5 గంటలకే వలంటీర్ల పింఛన్‌దారుల తలుపు తట్టి నగదు పంపిణీ చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయం 2 గ్రామ కార్యదర్శి ప్రమీల, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ తాడిమర్రి రమణారెడ్డి, సిద్దే రామకృష్ణారెడ్డి, బీసాని లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



పుట్టపర్తి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేస్తున్నారని బుక్కపట్నం మండలం సిద్దరాంపురం సర్పంచ్ రమణయ్య అన్నారు. ఆయన బుధవారం కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్త పింఛన్‌దారులు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దయ్యాల చెన్నమ్మ, పార్టీ నేతలు నేలకోటప్ప తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పాఠశాలలో చేరిక


బాల కార్మికుల వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

ధర్మవరం అర్బన్: ధర్మవరంలో పలు దుకాణాల్లో బాల కార్మికులుగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించామని ఎంఈఓ గోపాల్‌నాయక్, లేబర్ ఆఫీసర్ నరేష్, మెడికల్ ఆఫీసర్ జగదీష్, సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పట్టణంలోని పలు షాపుల్లో పనిచేస్తున్న 9 మంది బాల కార్మికులను గుర్తించి వారిని వెంటనే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో వార్డెన్ శివశంకర్, పల్లవి, రిటైర్డ్ ఎన్జీవో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

నల్లచెరువు: మేజర్ పంచాయతీకి సంబంధించిన పలు కాలనీలకు మంజూరైన రూ.80 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్లకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.20 లక్షలతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచ్ పంచ రత్నమ్మ, ఎంపీటీసీలు లక్ష్మిదేవి, సుమియా తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కోర్టు తరలింపుపై న్యాయవాదుల నిరసన


ఆర్డీఓ తిప్పేనాయక్‌కు వినతిపత్రం అందిస్తున్న న్యాయవాదులు

ధర్మవరం అర్బన్: ధర్మవరం ఆర్డీఓ కోర్టును పుట్టపర్తికి తరలిస్తుండటం బాధాకరమని బార్ అసోసియేషన్ కార్యదర్శి రాఘవేంద్ర తెలిపారు. ధర్మవరం బార్ అసోసియేషన్‌లో బుధవారం సీనియర్, జూనియర్ న్యాయవాదులు సమావేశం నిర్వహించి మూడు రోజులపాటు విధులను బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని ఆర్డీఓకు వినతిపత్రం అందించారు. ధర్మవరం ఆర్డీఓ కోర్టును పుట్టపర్తికి మార్చడం సరికాదన్నారు. దీనివల్ల న్యాయవాదులతోపాటు కక్షిదారులు కూడా వ్యయప్రయాసాలకు గురికావాల్సి వస్తుందని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్డీఓ కోర్టు మార్పును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీఓ కోర్టు మార్పు నిలుపుదల చేయకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులున్నారు.

పాఠశాలలకు ప్లాస్టిక్ టబ్, డస్ట్‌బిన్లు


పుట్టపర్తి ఎమ్మార్సీలో ప్లాస్టిక్ వస్తువులు భద్రపరుస్తున్న సిబ్బంది

పుట్టపర్తి అర్బన్: ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తోంది. పుట్టపర్తి మండలంలో 48 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, ఇప్పటికే సుమారు 27 పాఠశాలల్లో నాడు-నేడు కింద అభివృద్ధి చేశారు. ప్రతి పాఠశాలలోనూ నాణ్యమైన మధ్యాహ్న భోజనం, రాగిజావ, చిక్కీలు, కోడిగుడ్లు అందజేస్తున్నారు. గతం కంటే విద్యార్థుల సంఖ్య బాగా పెరిగింది. ఇక ఈ ఏడాదికి గాను పారిశుధ్యం మెరుగు పరచడానికి ప్రభుత్వం ప్రతి పాఠశాలకూ డస్ట్‌బిన్, ప్లాస్టిక్ బకెట్, మినీ బకెట్, మగ్‌లను సరఫరా చేసింది. పుట్టపర్తి మండలానికి 53 బకెట్లు, 106 డస్ట్‌బిన్‌లు, 145 మినీ బకెట్లు, 53 మగ్‌లు సరఫరా చేసింది. వీటిని పుట్టపర్తి ఎమ్మార్సీ కార్యాలయంలో భద్రపరిచి పాఠశాలలకు అందజేయనున్నారు.

విరాళం అందజేత


విరాళం అందజేస్తున్న లక్ష్మీనరసమ్మ

ప్రశాంతి నిలయం: పుట్టపర్తి రూరల్ మండలం పెడపల్లిలో వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు పుడా చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ రూ.50 వేల విరాళం అందజేశారు. వాల్మీకి విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులకు బుధవారం పుట్టపర్తిలోని ఆమె నివాసంలో నగదు అందించారు. కార్యక్రమంలో వాల్మీకి ఆర్గనైజేషన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు గంగాద్రి, పెడపల్లి వాల్మీకి సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, నాగప్ప, అక్కులప్ప, చెన్నకేశవులు, తిప్పన్న, ఈరజిన్నప్ప, వెంకటేష్ తదితరులున్నారు.

బాధ్యతల స్వీకరణ


సీఐ వెంకటేశ్వర్లు

కదిరి టౌన్: కదిరి రూరల్ సీఐగా జి.వెంకటేశ్వర్లు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వెంపల్లి సర్కిల్ సీఐగా పనిచేస్తూ కదిరి రూరల్ సర్కిల్‌కు ఆయన బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తలుపుల, తనకల్లు, నల్లచెరువు, గాండ్లపెంట, నంబులపూలకుంట ఎస్‌ఐలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తచెరువు: ఎంపీడీఓగా భారాన్ సాబ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గుత్తి ఈఓఆర్డీగా పని చేస్తూ పదోన్నతిపై మండల ఎంపీడీఓగా బదిలీ అయ్యారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సిద్దారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ మెంబర్ మున్వర్‌బాషాతో పాటు పలువురు నూతన ఎంపీడీఓను కలిసి పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం తన వంతుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పాటుపడతానని తెలియజేశారు.

కళ్లను కాపాడుకోవాలి

తాడిమర్రి: సున్నితమైన కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆప్తాలమిక్ అధికారి షేక్ సికిందర్ విద్యార్థులకు సూచించారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన మండలంలోని కునుకుంట్ల, పిన్నదరి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కునుకుంట్లలో 130 మంది విద్యార్థులకు కంటివైద్య పరీక్షలు నిర్వహించి 15 మందికి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. అలాగే పిన్నదరిలో 143 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు చేసి 15 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి అద్దాలు అవసరం ఉన్నవారికి మరో 15 రోజుల్లో ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామ్‌కుమార్, పీహెచ్‌ఎన్ లక్ష్మీదేవి, ఎంఎల్‌హెచ్ పీ సుభాషిణి, ఆరోగ్య కార్యకర్తలు జానకీరామ్, రంగనాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఆనర్స్ కోర్సుల మంజూరు

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు 4 సంవత్సరాల డిగ్రీ ఆనర్స్ కోర్సులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. స్మిత బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీకామ్, బీఎస్సీ కెమిస్ట్రీ, బీఏ తెలుగు ఆనర్స్ కోర్సులు జిల్లాలో తమ కళాశాలకు మాత్రమే మంజూరయ్యాయని తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసుకున్నవారు కూడా ఆనర్స్ నాలుగు సంవత్సరాల కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

నల్లమాడ: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ దుంగావత్ సునీతా బాయి ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మండలంలోని రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఎంపీపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో తాగునీటి కొరత ఉందని వైద్యాధికారి ఎంపీపీ దృష్టికి తీసుకురాగా సమస్యను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు అంజి నాయక్, శంకర్‌నాయక్, సల్లప్పనాయక్ ఉన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై శిక్షణ

తనకల్లు: మండల పరిధిలోని చీకటిమానిపల్లి షిర్డీ సాయి మందిరంలో బుధవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పూల నరసింహులు మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి అక్టోబర్ 30 వరకు జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి విలేజ్ క్లినిక్ పరిధిలోని ఒక గ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందజేస్తామన్నారు. హెల్త్ క్యాంప్‌లో ఇద్దరు సివిల్ సర్జన్లు, మరో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ నెల 15 నుంచి ఆయా వలంటీర్లు ఇంటింటా సర్వే చేసి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించాలన్నారు. ఎంపీడీఓ, తహసీల్దార్ల ఆధ్వర్యంలో రెండు బందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో..

పుట్టపర్తి: బుక్కపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష'పై అవగాహన సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, వలంటీర్లు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణ, ఏర్పాట్లపై ఎంపీడీఓ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నల్లచెరువులో...

నల్లచెరువు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల వైద్యాధికారి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. ఈ నెల 16 తేదీ నుంచి సమన్వయం చేసుకుని ఆయా గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించాలని తెలిపారు. ఎవరికైనా ఆరోగ్య సమస్యలుంటే ఆరోగ్య సురక్ష యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. తహసీల్దార్ రవికుమార్, ఏఓ రామకృష్ణ, సీడీపీఓ గంగ రత్నమ్మ తదితరులున్నారు.

ఆర్టీసీ కార్మికుల సంబరాలు


సంబరాలు చేసుకుంటున్న నాయకులు


కదిరిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ధర్మవరం అర్బన్: ఆర్టీసీ యూనియన్లకు జీఓల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడంతో యూనియన్ల నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఆర్టీసీ డిపోలో బుధవారం ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా రీజినల్ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గేట్‌మీటింగ్ నిర్వహించారు. ప్రభుత్వానికి, వీసీ, ఎండీ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీరాములు, మల్లికార్జున, నరసింహులు, ఆదినారాయణ, లక్ష్మి, అరుణమ్మ, ముస్తఫ, మల్లికార్జున, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

• ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ వారు కూడా సంబరాలు చేసుకున్నారు. గేట్‌మీటింగ్ నిర్వహించి ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ వైజేపీ కుమార్, రీజనల్ ఛైర్మన్ బి.ముత్యాలప్ప, నాగశేఖర్, దుర్గాప్రసాద్, నీళ్ల శంకరయ్య, వైవీఎస్ రెడ్డి, ప్రభాకర్, మధుసూదన్, హరికృష్ణ, డీఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కదిరిలో..

కదిరి అర్బన్: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్‌లకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడంతో స్థానిక ఆర్టీసీ డిపోలో బుధవారం రెండు యూనియన్ల నాయకులు వేర్వేరుగా సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ల గుర్తింపు పత్రాలను డీఎం మైనోద్దీన్‌కు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు


ధర్మవరం ప్రభుత్వ పాఠశాలలో పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం


కనగానపల్లి: నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు


ముదిగుబ్బ: క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కనగానపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఎనిమిది ఉన్నత పాఠశాలలకు చెందిన 150 విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీలను ఎంఈఓ శ్రీదేవి ప్రారంభించారు. బాలబాలికలను రెండు విభాగాలు చేసి 9 రకాల పోటీలు నిర్వహించారు. కబడ్డీలో మోడల్ స్కూల్, ఖోఖోలో జెడ్పీహెచ్ఎస్ కనగానపల్లి, త్రోబాల్‌లో కేజీబీవీ, వాలీబాల్‌లో మద్దెలచెరువు, అథ్లెటిక్స్‌లో మామిళ్లపల్లి, తగరకుంట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు గెలుపొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆత్మకూరులో జరిగే నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు పీడీ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మీదేవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికిరణ్, ఎస్‌సీ చైర్మన్ విశ్వనాథ్, పీఈటీలు మాధవరాజులు, శివారెడ్డి, జయసింహా, గురుప్రియా పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం మండలస్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. 100, 200, 800, 1,500, 3,000 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, లాంగ్‌జంప్, హైజంప్ క్రీడల్లో విద్యార్థులు పోటీ పడ్డారు. మండలస్థాయిలో ప్రతిభ చూపిన వారు నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని నిర్వాహకులు పీడీలు రఘునాథరావు, నాగేంద్ర, ప్రతాప్, పద్మ, లక్ష్మీనారాయణలు తెలిపారు. ఈనెల 14,15 తేదీలలో నియోజకవర్గ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

ముదిగుబ్బలో..

ముదిగుబ్బ: ముదిగుబ్బ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో భాగంగా మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. అండర్-14, అండర్-17 విభాగాలలో బాలురు, బాలికలు ఉత్సాహంగా ఆటల పోటీలలో పాల్గొన్నారు. విజేతలైన క్రీడాకారులకు షీల్డ్స్, మెడల్స్ ఇచ్చి సత్కరించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు గురువారం నుంచి ధర్మవరం బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగే నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు రాఘవ, రమాదేవి తెలిపారు. కార్యక్రమంలో పీడీలు రాజశేఖర్, రేఖ, శాంతలింగం, బయారెడ్డి, రజనీకాంత్, శిల్ప, జ్యోతియాదవ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: బత్తలపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధారం మండలస్థాయి ఆటల పోటీలను నిర్వహించారు. ఎంఈఓ చాముండేశ్వరి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి అధ్యక్షతన మండల స్థాయి ఆటల పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన దాదాపు 30 మంది క్రీడాకారులను మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేశారు. క్రీడాకారులను అభినందించారు.

గిరిజన విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షునిగా నవీన్

కదిరి అర్బన్: గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమాఖ్య జిల్లా అధ్యక్షునిగా పట్టణానికి చెందిన నవీన్‌నాయక్ నియమితులయ్యారు. ఆ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్‌నాయక్ బుధవారం ఉత్తర్వులు అందించారు.

ఘనంగా గ్రామోత్సవం

ముదిగుబ్బ: మండల కేంద్రంలో బుధవారం ప్రబోధానంద భక్తుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుని గ్రామోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. పల్లకిలో ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో సీఐ యతీంద్ర, సర్పంచ్ లక్ష్మిదేవి, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతగా సిమెంట్ రోడ్ల నిర్మాణం

బత్తలపల్లి: గ్రామాలలోని కాలనీలలో ఏర్పాటు చేస్తున్న సిమెంట్ రోడ్లను నాణ్యతగా చేపట్టాలని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పోట్లమర్రి పంచాయతీ పరిధిలోని గంటాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.12 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని బుధవారం వారు పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు.